## క్లుప్తంగా

### నిర్భయంగా ఓటు వేయాలి



బూర్జలో ఫ్లాగ్‌మార్చ్ చేస్తున్న ఎస్సై రాజేష్, పోలీసులు

**సీతానగరం:** ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, శాంతి యుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై ఎం.రాజేష్ కోరారు. మండలంలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో భద్రతా ఏర్పాట్లను శుక్రవారం పర్యవేక్షించారు. బూర్జ, నిడగల్లు, సీతానగరంలో ప్రత్యేక పోలీసు బలగాలతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు గుంపులుగా ఉండొద్దని సూచించారు. అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించేవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ప్రగతి బాట



పెద్దవలస నుంచి మూలవలసకు నిర్మించిన బీటీరోడ్డు



గ్రామానికి వెళ్లేందుకు నిర్మించిన కాజ్‌వే

**సాలూరు రూరల్:** మండలంలోని నార్లవలస పంచాయతీ పెద్దవలస గ్రామం నుంచి మూలవలస గ్రామానికి రూ.1 కోటితో బీటీరోడ్డు నిర్మాణం చేపట్టారు. గతంలో గ్రామానికి వెళ్లాలంటే పొలం గట్టుల వెంట నడవాల్సి వచ్చేది. వర్షం పడితే గ్రామానికి చేరుకునేందుకు గ్రామస్తులు నానా అవస్థలు పడేవారు. గత ప్రభుత్వం గ్రామస్తుల సమస్యను గాలికొదిలేసింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ప్రజాప్రతినిధులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం రూ.1 కోటి నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో పెద్దవలస గ్రామం నుంచి మూలవలసకు వెళ్లేందుకు కాజ్‌వేతో పాటు బీటీరోడ్డు నిర్మించారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న రోడ్డు కష్టాలు ఎట్టకేలకు తీరాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### మా దారి మారింది



నాడు- అధ్వానంగా ఉన్న పార్వతీపురం-కూనేరు రహదారి



నాడు- అధ్వానంగా ఉన్న పార్వతీపురం-కూనేరు రహదారి

**పార్వతీపురం టౌన్:** గుంతలతో నిండి అధ్వానంగా ఉన్న పార్వతీపురం-కూనేరు రహదారి నేడు అద్దంలా మారిపోయింది. వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో ప్రయాణానికి వాహనదారులు గతంలో ఇబ్బందులు పడేవారు. ప్రతీ నెల పదుల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతుండేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.6.85 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు చేపట్టారు. అధ్వానంగా ఉన్న రహదారి నేడు అద్భుతంగా తయారవడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయి



నేను నా సొంత పనుల నిమిత్తం ఎప్పటికప్పుడు పార్వతీపురం-కూనేరు రోడ్డులో ప్రయాణించే వాడిని. ఈ రోడ్డులో పెద్ద పెద్ద గుంతలు ఉండేవి. ఇరువైపులా రోడ్డు కోతకు గురైంది. ఈ రోడ్డులో ప్రయాణం ప్రమాదకరంగా ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రహదారి గుంతలను పూడ్చివేసి అభివృద్ధి చేయడంతో నేడు ఈ రోడ్డులో ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా మారింది.

– గుంటముక్కల దుర్గారావు, పార్వతీపురం

# పార్వతీపురంలో ప్రగతి పవనాలు

- బైపాస్ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యకు చెక్
- తోటపల్లి రిజర్వాయ్ నుంచి పట్టణానికి తాగునీరు సరఫరా
- ఆహ్లాదంగా మారిన పార్కులు
- వరహాలగెడ్డలో పూడిలక తొలగింపుతో ముంపు ప్రాంతాల సమస్యల పరిష్కారం

**పార్వతీపురం టౌన్:** గత పాలకుల నిర్లక్ష్యం, సరైన నాయకుడు లేక పార్వతీపురం అభివృద్ధికి దూరంగా ఉండేది. ఇక్కడి బైపాస్ రోడ్డును నరకానికి దారిగా పేర్కొనేవారు. వరహాల గెడ్డ పూడికలు, వ్యర్థాలతో పేరుకుపోయిన మురుగుకాలువలా కనిపించేది. వర్షాకాలంలో ఈ గెడ్డ పొంగి పల్లపు ప్రాంతాల్లోని ఇళ్లను ముంచెత్తేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పార్వతీపురం పట్టణంలో ప్రగతి పవనాలు వీస్తున్నాయి. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రూ.1.90 కోట్లతో బైపాస్ రోడ్డును నిర్మించారు. వరహాలగెడ్డలో పూడికలు తొలగించి ముంపు కష్టాలను తీర్చారు. ఇంటింటి చెత్త సేకరణకు పట్టణానికి 10 క్లాప్ వాహనాలు మంజూరు చేసి ప్రతిరోజు చెత్తను సేకరిస్తున్నారు. బైపాస్ రోడ్డులో విద్యుత్ దీపాలు వేయించి రాత్రి సమయాన ప్రయాణించేవారికి వెలుగులు ప్రసరింపజేశారు. మరోవైపు అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరవేస్తున్నారు. పట్టణంలో మున్సిపల్ పార్కులను సుందరంగా తీర్చిదిద్దారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పార్వతీపురం పట్టణ రూపురేఖలు మారిపోయాయి.

### ట్రాఫిక్ సమస్యకు చెక్

పట్టంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గుంతలతో నిండిపోయి అభివృద్ధికి నోచుకోని బైపాస రహదారిని రూ.1.90 కోట్లతో అభివృద్ధి చేసింది. దీంతో ట్రాఫిక్ సమస్యతో పాటు రోడ్డు ప్రమాదాలకు చెక్ పడింది.



బైపాస్ రోడ్డు

| | |
|---|---|
| మొత్తం జనాభా | 54,070 |
| వార్డులు | 30 |
| సచివాలయాలు | 15 |
| సచివాలయ సిబ్బంది | 120 |
| వలంటీర్లు | 272 |
| రైస్ కార్డులు | 12,460 |
| వైఎస్సార్ పింఛన్ కానుక లబ్ధిదారులు | 4,972 |

### సుందరంగా మారిన పార్కులు

ఒకప్పుడు పట్టణంలో ఉండే ఐదు మున్సిపల్ పార్కులు మందుబాబులకు, జూదర్లకు అడ్డాగా ఉండేవి. 2019 తరువాత పార్కుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా పార్వతీపురం నడిబొడ్డున ఉన్న సస్యాసిరాజు స్మారకపార్క్, ఎస్ఎస్ఎం నగర్ పార్కులను సుందరంగా తీర్చిదిద్దారు. పట్టణవాసులు వ్యాయామాలు చేసేందుకు వీలుగా వాకింగ్ ట్రాక్, ఇతర పరికరాలను ఏర్పాటు చేశారు.

### క్రమం తప్పకుండా తాగునీరు

పార్వతీపురంలో ఏళ్లనాటి తాగునీటి సమస్యకు ప్రభుత్వం చెక్‌పెట్టింది. పట్టణానికి తాగునీటి వనరైన తోటపల్లి నాగావళి నది నుంచి వస్తున్న పైపు లైన్ల మరమ్మతుల కారణంగా కొన్ని రోజులు బురద నీరు వచ్చేది. పైపులైన్ మరమ్మతు పనులను చేపట్టి స్వచ్ఛమైన తాగునీటిని అందజేస్తున్నారు. అంతేకాకుండా తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం రూ.60 కోట్ల నిధులను కేటాయించింది.



పంప్‌హౌస్ మరమ్మతులను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

### రూ.10 కోట్లతో రోడ్ల నిర్మాణం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో రోడ్లు, డ్రైన్‌ల అభివృద్ధికి రూ.10 కోట్లు ఖర్చు చేశారు. చిన దేవరవీధి, నందమూరి కాలనీ, గంటా వీధి, మేదర వీధి, గాంధీ సత్రంవీధి, తాళాబత్తులవీధి, రెడ్డి విధి, లింగంవీధి,

### చెత్త సేకరణకు 10 వాహనాలు

గతంలో పట్టణంలోని వీధుల్లో చెత్త పేరుకుపోవడంతో వార్డులు మురికివాడలను తలపించేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక క్లీన్ ఏపీ(క్లాప్) కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ప్రతీ ఇంటి నుంచి చెత్త సేకరణకు 10 వాహనాలు కేటాయించారు. చెత్త సేకరణకు ప్రతీ ఇంటికీ మూడు బుట్టలు చొప్పున అందజేశారు. గ్రీన్ అంబాసిడర్లను నియమించి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. దీంతో పట్టణం పరిశుభ్రంగా మారింది.



పట్టణంలో ఇంటింటి చెత్త సేకరణ



సస్యాసిరాజు స్మారకపార్క్

### వరహాలగెడ్డ పూడికల తీత



పూడికలు తీసిన వరహాలగెడ్డ

వర్షాకాలంలో పట్టణంలోని పలు ప్రాంతాలకు ముంపునకు గురయ్యేవి. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి ఉండేది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ముంపు సమస్యకు పరిష్కారం లభించింది. ముంపునకు కారణమైన వరహాలగెడ్డలో ఆక్రమణలు, పూడికలను తొలగించారు. ముంపు ప్రాంతాల్లోకి వర్షంనీరు రాకుండా తగిన చర్యలు చేపట్టారు.

### పట్టణాన్ని అభివృద్ధి చేశారు



గతంలో పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఉండేది. ప్రస్తుతం పట్టణంలోని రోడ్లపై డివైడర్ల ఏర్పాటు చేసి, మధ్య ఖాళీ స్థలాన్ని పార్కింగ్‌కు కేటాయించడం, బైపాస్ రోడ్డు పునఃనిర్మించడంతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించింది. పట్టణంలోని పార్కులు, డివైడర్లపై మొక్కలు వేసి పట్టణాన్ని సుందరీకరించారు. గతంలో పోల్చుకుంటే పార్వతీపురం పట్టణం ఎంతో అభివృద్ధి చెందింది.

– గులిపిల్లి మాధవ్, పార్వతీపురం పట్టణం

### జగనన్న వచ్చాక మార్పు మొదలైంది



ఒకప్పుడు పట్టణంలో ఆటో నడపాలంటే నరకయాతన అనుభవించే వాళ్లాం. తరచూ ఆటోలు రిపేర్లకు వచ్చేవి. వాటిని బాగుచేసేందుకు వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది. జగనన్న ప్రభుత్వం వచ్చాక పట్టణంలోని రోడ్లకు మహర్దశ వచ్చింది. అభివృద్ధి పనులు సాగుతున్నాయి. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా ఆర్థిక సాయం జమ అవుతోంది.

– బత్తులు కృపారావు, ఆటో డ్రైవర్, పార్వతీపురం

# ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం.. మన కలలు నిజం చేసుకుందాం..

- సీఎం జగన్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం
- కూటమి హామీలు నమ్మి మోసపోవద్దు
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు

**బలిజిపేట:** రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి మన కలలను సాకారం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు పిలుపునిచ్చారు. మండలంలోని నూకలవాడ, వంతరాం, గంగాడ, నారన్నాయుడువలస, పలగర, పెదపెంకి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలను అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో పేదల జీవితాలు మెరుగుపడ్డాయన్నారు. పేదలు బాగుపడుతుంటే ఓర్వలేక ప్రతిపక్షాలు సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నాయని, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రతిపక్షాల బూటకపు హామీలు నమ్మి మోసపోవద్దని, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా.. మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిందేనన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో మనమంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, వంగపండు ఉష, పార్టీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, బి.హేమలత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### సామాజిక అభివృద్ధి సీఎం జగన్‌కే సాధ్యం

**సీతానగరం:** ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమని, ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్ మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు కోరారు. మండలంలోని అప్పయ్యపేట, సీతానగరం, పెదబోగిలి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతీ గ్రామంలో జోగారావుకు ప్రజలు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. గడపగడపలో మహిళలు హారతులు ఇచ్చి మద్దతు ప్రకటించారు. గతంలో ఎవరూ అందివ్వనన్ని సంక్షేమ పథకాలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమకు అందించారని, తమంతా ఈ ఎన్నికల్లో ఆయనకే మద్దతిస్తామని మహిళలంతా ముక్తకంఠంతో చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు మాట్లాడుతూ.. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయితేనే ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు నిర్విఘ్నంగా అందుతాయని, అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, ఇప్పుడు మళ్లీ అవే హామీలతో మరోసారి మోసం చేసేందుకు మీ ముందుకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో అప్పయ్యపేట ఎంపీటీసీ బి.కుసుమ, సచివాలయ కన్వీనర్ సూర్యనారాయణ, ఎస్.ఆనందరావు, జి.లక్ష్మన్నాయుడు, పార్టీ సీనియర్ నాయకుడు సాలా సూర్యారావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.విశ్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ఎస్.జయమణి, ఎంపీటీసీ ఎస్.గౌరీ, సీనియర్ నాయకులు ఎస్.రామారావు, ఆర్వీ పార్థసారధి, ఎస్.లక్ష్మీ, పి.రామారావు, యు.సురేష్, ఎస్.రమేష్, ఎస్.కిరణ్‌కుమార్, శంకరాపు వెంకటరమణ పాల్గొన్నారు.



సీతానగరం: నాటుబండిపై ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు



బలిజిపేట: వంతరాంలో ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు


# టీడీపీ మేనిఫెస్టో నమ్మి మోసపోవద్దు

- ప్రజలకు మంచి చేసింది జగన్.. మోసం చేసింది చంద్రబాబు
- ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజన్నదొర



పాంచాలిలో రాజన్నదొరకు స్వాగతం పలుకుతున్న మహిళలు

**పాచిపెంట:** టీడీపీ మాయల మేనిఫెస్టోను నమ్మి మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ సాలూరు అసెంబ్లీ అభ్యర్థి పీడిక రాజన్నదొర ఓటర్లకు పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని అన్నారు. మండలంలో పాంచాలి, గురివినాయుడుపేట, గర్శెల్లవలస, పాచిపెంట, పిండ్రంగివలస గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు ఆయనకు హారతులు పట్టి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. స్థానిక నాయకులతో కలిసి రాజన్నదొర ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో అందించిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ప్రజలను ఏ విధంగా మోసగించారో గుర్తు చేశారు. మళ్లీ అవే బూటకపు హామీలతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు వస్తున్నాడని, చంద్రబాబు హామీలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని, తనను ఎమ్మెల్యేగా, తనూజారాణిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



పాచిపెంటలో రాజన్నదొరకు మద్దతుగా తరలివచ్చిన జనసమూహంలో ఓ భాగం

### పాచిపెంట, పాంచాలిలో హోరెత్తిన ర్యాలీలు

పాచిపెంట మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి ఆధ్వర్యంలో, పాంచాలిలో శనాపతి నారాయణరావు ఆధ్వర్యంలో రాజన్నదొరకు మద్దతుగా భారీ ర్యాలీలు నిర్వహించారు. జై జగన్, జై రాజన్నదొర నినాదాలతో గ్రామాలు మార్మోగాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, పార్టీ నాయకులు బడ్నాన ప్రమీల, గొట్టాపు ముత్యాలునాయుడు, పాచిపెంట వీరంనాయుడు, టి.గౌరీశ్వరరావు, ,కె.రవీంద్ర, మీసాల నారాయణమ్మ, కొండలరావు, సలాది అప్పలనాయుడు, ఇజ్జాడ అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



గురివినాయుడుపేట ప్రచారంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొర

## నిండు మనసుతో ఆశీర్వదించండి

సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి నేటి సాయంత్రంతో తెరపడనుండడంతో అభ్యర్థులు ప్రచారంలో స్పీడ్ పెంచారు. పార్వతీపురం, సాలూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పాలన అందించిన సీఎం జగన్ మోహన్‌రెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండో ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. – సాక్షి నెట్‌వర్క్



మక్కువ: వెంకటభైరిపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ వెంకటరత్నం



సీతానగరం: కొత్తవలసలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం చేస్తున్న సర్పంచ్ రెడ్డి అనిత, స్థానిక నాయకులు



మక్కువ: ఎం.పాలికవలసలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ సూర్యనారాయణ



మక్కువ: కొండరేజేరులో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం



సీతానగరం: పెదబోగిలిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ వీరాభిమాని రవి దంపతులు



సీతానగరం: బుడ్డిపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు